### ప్రభుత్వ భూమిని ఫారం ల్యాండ్ చేసి గుంటలుగా అమ్ముతున్నారు

## రియల్ వ్యాపారులు ప్రభుత్వ భూమిని అమ్మకుండా నిలిపివేయాలి

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా జూన్.26: రాజపూర్ మండల పరిధిలోని ఈర్లపల్లి గ్రామ శివారులో ఉన్న 74 సర్వే నంబర్ లో 8ఎకరాల ప్రభుత్వ భూమిని ఫారం ల్యాండ్ చేసి గుంటలుగా విక్రయాలు చేసే నర్సింహ రెడ్డి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోస్గి వెంకటయ్య అనే సామాజిక కార్యకర్త హైదరాబాద్ లోని సెక్రటేరియట్ ప్రజా దర్బార్ లో ఫిర్యాదు చేశారు .ఆ విషయం పై సంబంధించిన అధికారులకు సమాచారం అందించిన చర్యలు తీసుకుంటామని చెప్పారు కానీ ఎలాంటి చర్యలు తీసుకోలేదు అని అన్నారు.ప్రభుత్వ భూమిని అమ్మకుండా నిలిపివేయాలి అని అధికారులే భాద్యతలను తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడపరాదు: సీఐ చంద్రశేఖర్

మక్తల్ జూన్ 26 వాయిస్ టుడే ప్రతినిధి: మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నెంబర్ ప్లేట్ లేని వాహనాలను మక్తల్ సీఐ చంద్రశేఖర్, ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి స్పెషల్ డ్రైవ్ నిర్వహించి అట్టి వాహనాలను సీజ్ చేశారు . సరైన పత్రాలు , నెంబర్ ప్లేట్ లేకుండా తిరిగితే కఠిన చర్యలు తప్పవని మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని ఈ సందర్భంగా తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## యజమాని భూములో చెట్ల నరికివేత దోషులను కఠినంగా శిక్షించాలి

### పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన ఎలగందుల లక్ష్మీనారాయణ



వాయిస్ టుడే ప్రతినిధి జూన్ 27 హుస్నాబాద్ ప్రతిని : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని మరి చుట్టుపక్కల ప్రాంతాల్లో రోజురోజుకు భూ వివాదాలు పెరిగిపోతున్నాయి అయితే వీటికి సంబంధించిన పరిష్కార మార్గాలు మాత్రం దొరకడం లేదు హుస్నాబాద్ పట్టణంలోని కిసాన్ నగర్ ప్రాంతానికి చెందిన ఎనగందుల లక్ష్మీనారాయణ ఓదయ గ్రామపంచాయతీ హుస్నాబాద్ ఎస్సీ మాదిగ కులానికి చెందిన వ్యక్తి కిసాన్ నగర్ లోని సర్వేనెంబర్ 162 లో 185 చదరపు గజాలు 162 బై ఏ లో 244 గజాల విస్తీర్ణం మొత్తం 484చదరపు గజాల భూమి ఉంది ఆ భూమికి చుట్టూ ఫెన్సింగ్ ఉంది అయితే ఆ ఆ భూమిలో ఎవరూ లేని సమయంలో భూపతి చంద్రమౌళి అనే వ్యక్తి మొరం పోయించినాడు అయితే భూమి యజమాని వెళ్లి అడగాలా ఆ వ్యక్తిని కులం పేరుతో దూషించినందుకుగాను పోలీస్ స్టేషన్లో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు కాబడింది కేసు నెంబర్ 05-63/2022 ఆ కేసు కోర్టులో ఉండగానే చంద్ర మొగిలి అనే వ్యక్తి చొరబడి అందులో చాలా ఏళ్లుగా ఉన్నా చెట్లను కట్టే మిషన్ యజమాను సహకారంతో తొలగించినాడు ఆ సమయంలో ఇక్కడ లేని భూమి యజమాని వేరే వారి సమాచారంతో భూమి వద్దకు చేరుకొని పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇవ్వడం జరిగింది దీనిపై పోలీస్ అధికారులు విచారణ చేపడుతున్నారు విచారణలో నిజాలు తెలియాల్సి ఉంది



## పేద విద్యార్థి చదువుకు శాంత నారాయణ ట్రస్ట్ పుస్తకాలు దుస్తులు అందచేత

వాయిస్ టుడే మహబూబ్నగర్ జిల్లా జూన్ 26 : నవాబ్ పేట మండలం కాకర్ల పహాడ్ గ్రామానికి చెందిన విజయ కుమార్ చదువుకు శాంత నారాయణ చారిటబుల్ ట్రస్ట్ సహకారం అందిస్తుంది. రెండు సంవత్సరాల క్రితం మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మహబూబ్నగర్ మండలం ఫతేపూర్ గ్రామ పర్యటన భాగంగా చదువుకొవాలని ఉందని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ వద్దకు వచ్చి విజయకుమార్ చెప్పడం తో వెంటనే స్పందించి ప్రైవేట్ పాఠశాల లో అడ్మిషన్ ఇప్పించి, హాస్టల్ సౌకర్యం కల్పించారు అడ్మిషన్ సమయం నుంచి ఇప్పటి వరకు విజయ కుమార్ చదువుకు అవసరం అయినా ఖర్చులు అన్ని కూడా ట్రస్ట్ ద్వారా అందిస్తున్నారు. మూడవ ఏడాది (9 వ తరగతి) చదివేటందుకు అవసరం ఐన పుస్తకాలు, ఇతర సామగ్రిని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ బుధవారం ఆయన నివాసంలో విజయ్ కుమార్ కు అందించారు పేద పిల్లల చదువు తో పాటు అనేక సేవా కార్యక్రమాలు ట్రస్ట్ ద్వారా నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు.

## బైక్ విద్యుత్ స్తంభానికి ఢీకొని యువకుడు మృతి



వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా జూన్ 26 : నవాబ్ పేట మండల పరిధిలోని కిషన్ గూడ గ్రామానికి చెందిన గొల్ల మల్లేష్ అనే యువకుడు బైక్ అదుపుతప్పి విద్యుత్ స్తంభానికి ఢీకొని తలకు బలంగా తాకడంతో అక్కడికక్కడే మృతిచెందారు అని అతని కుటుంబ సభ్యులు తెలిపారు.మల్లేష్ చిన్న వయసు లోనే మరణించడం చాలా బాధాకరం అని అతని కుటుంబ సభ్యులకు తీరన నోటు స్నేహితులు బాధతో దుఃఖిస్తున్నారు.

# డ్రగ్స్ రహిత సమాజమే పోలీసు లక్ష్యం: ఎస్పీ సింధు శర్మ




కామారెడ్డి బ్యూరో జూన్ 26 వాయిస్ టుడే: డ్రగ్స్ రహిత సమాజమే పోలీసుల లక్ష్యమని కామారెడ్డి ఎస్పీ సింధు శర్మ అన్నారు. బుధవారం ప్రపంచ మాదకద్రవ్యాల నిర్మల దినోత్సవ సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అవగాహన ర్యాలీ నీ జెండా ఊపి ప్రారంభించారు. సాందీపని కాలేజీ నుండి నిజాంసాగర్ ఎక్స్ రోడ్ వరకు,మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని సింధు శర్మ పిలుపునిచ్చారు.యువత డ్రగ్స్ వినియోగానికి దూరంగా ఉండాలని, ప్రపంచ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా బుధవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కామారెడ్డి పట్టణంలో మాదకద్రవ్యాలకు యువత బానిసై జీవితాలను కోల్పోతున్న తరుణంలో మాదక ద్రవ్యాలను తీసుకోవడం వల్ల జరిగే నష్టాలు, వాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై,యువత తమ శక్తియుక్తులను డ్రగ్స్ మాయలో పడి వృథా చేసుకోకూడదని, ఒక్కసారి డ్రగ్స్ వాడినా సరే అది మెల్లమెల్లగా వ్యసనంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. డ్రగ్స్ మీద పోలీసులు చేస్తున్న పోరాటంలో యువత పాలుపంచుకోవాలని అన్నారు, డ్రగ్స్ వినియోగానికి దూరంగా ఉండడంతో పాటు, తమ దృష్టికి వచ్చే నిషేధిత డ్రగ్స్ సరఫరా మరియు వినియోగానికి సంబంధించిన సమాచారాన్ని తక్షణమే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. నిషేధిత డ్రగ్స్ వాడడం వల్ల ఎన్నో రోడ్డు ప్రమాదాలు,ఇతర నేరాలకు పాల్పడుతూ కుటుంబాలు విచ్ఛిన్నం అవుతున్నాయని పేర్కొన్నారు.డ్రగ్స్ రహిత సమాజం కోసం పోలీసు శాఖ, యువత మరియు సమాజంలోని అన్ని వర్గాలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. నిషేధిత మత్తుపదార్థాల వాడకం అనేది సమాజానికి పట్టిన చీడపురుగు వంటిదని, డ్రగ్స్ వినియోగాన్ని సమూలంగా ప్రక్షాళన చేయాలని, తెలిసీ తెలియక మత్తుపదార్థాల బారిన పడడం వల్ల యువత బంగారు భవిష్యత్తు నాశనం అవుతోందని, యువత యొక్క శారీరక మానసిక ఆరోగ్యాన్ని మత్తుపదార్థాలు విచ్ఛిన్నం చేస్తున్నాయని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా డ్రగ్స్ రవాణా మరియు వినియోగాన్ని అరికట్టడానికి కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎవరైన గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలను సరఫరా చేస్తున్నట్లు సమాచారం తెలిస్తే, టోల్ ఫ్రీ నంబర్ 8712686133 కి సమాచారం తెలపాలని కోరారు. వారిపై ఎన్, డి, పి,ఎస్ చట్టం-1985 తో పాటు ఇతర చట్టాల ప్రకారం కఠిన కేసులు నమోదు చేయడం జరిగిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, కామారెడ్డి డి.ఎస్.పి నాగేశ్వర్ రావు , సిఐలు చంద్రశేఖర్ రెడ్డి, రామన్, మిషన్ పరివర్తన కమ్యూనిటీ ఎడ్యుకేటర్స్ మోసర్ల శ్రీకాంత్ రెడ్డి, సుమన్, ఎక్సైజ్, ఐసిడిఎస్ అధికారులు, ఎస్సైలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు విధులపట్ల అలసత్వం వహించవద్దు

### ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి



కోదాడ , జూన్ 26(వాయిస్ టుడే ప్రతినిధి): కోదాడ మండల సర్వసభ్య సమావేశం బుధవారం ఎంపీపీ మల్లెల రాణి అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి పాల్గొని మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గ అభివృద్ధికి ఎన్ని నిధులైన తెస్తామని అధికారులు ఆ నిధులతో అభివృద్ధి పనులు చేపట్టాలని,విధుల పట్ల అలసత్వం వహించవద్దని హెచ్చరించారు.అలాగే ప్రజా ప్రతినిధులు నేరుగా గ్రామాల్లో సమస్యలను నా దృష్టికి తెచ్చి తెచ్చినట్లయితే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కృష్ణకుమారి, ఎమ్మార్వో సాయి గౌడ్, ఎంపీడీఓ,వైస్ ఎంపీపీ, ఎంపీటీసీలు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## చిన్నారులను అభినందించిన సిఐ సైధా

### మారకద్రవ్యాల నిర్మూలన మనందరి బాధ్యత

### డ్రగ్స్ మహమారిని తరిమేద్దాం డ్రగ్స్ రహిత సమాజాన్ని భావితరాలకు అందిద్దాం



వాయిస్ టు డే జూన్ 26(సిద్దిపేట్ జిల్లా ప్రతినిధి ) సిద్దిపేట్ జిల్లా గజ్వేల్ మత్తు చేస్తుంది జీవితాన్ని చిత్తు నేడు మారకద్రవ్యాల నివారణ దినోత్సవం సందర్భంగా గజ్వేల్ సిఐ బి సిఐ సైదా ఆధ్వర్యంలో గజ్వేల్ కేంద్రంలో ర్యాలీ నిర్వహించి విద్యార్థిని విద్యార్థులచే సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించడం జరిగింది ఉపన్యాసము, పెయింటింగ్, గెలుపొందిన విద్యార్థులకు ఫస్ట్, సెకండ్, థర్డ్, సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది.

## కాంటాక్ట్ బేసిక్ కార్మికులకు పర్మినెంట్ చేయాలి

వాయిస్ టుడే మహబూబ్నగర్ జిల్లా జూన్, 26: మహబూబ్నగర్: తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో చలో జిల్లా కలెక్టరేట్ ధర్నా కార్యక్రమానికి బయలుదేరిన జడ్చర్ల మున్సిపల్ కార్మికులు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఆకుల వెంకటేష్ పట్టణ అధ్యక్షుడు, మహేష్ మాట్లాడుతూ , కనీస వేతనం 2 పి ఆర్ సి లో 26000 ఇవ్వాలని,మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, ఆలోపు ఆంధ్రప్రదేశ్లో ఇస్తున్నట్లు 21రూపాయలు వేల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు, మున్సిపల్ కార్మికులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పథకంలో ఇండ్లు ఇండ్ల స్థలాలు లేని వారికి ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు, స్థానిక మున్సిపాలిటీ లో సమస్యలు చాలా ఉన్నాయని వారం క్రిందట ఎమ్మెల్యే కి దృష్టికి కూడా ఈ కార్మికుల సమస్యలును తీసుకుపోయమని , త్వరలో కార్మికుల అందరితో మీటింగ్ ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కార చేస్తారని హామీ ఇచ్చారని ఎంతోమంది కార్మికుల ప్రమాదాల్లో అనారోగ్యంగా కారణంగా చనిపోతున్నారని చనిపోతున్న కార్మికుల కనీసం 25 లక్షలు ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో జడ్చర్ల టౌన్ ఉపాధ్యక్షులు, అలివేలు, ఆర్గనైజింగ్ సెక్రటరీ కృష్ణ,కార్యవర్గ సభ్యులు, ఫిట్టర్ యాదయ్య, వెంకటయ్య, అంజమ్మ, పాత బజార్ లక్ష్మమ్మ,, ఎస్ యాదమ్మ, పాండు, శివ,30 మంది కార్మికులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మాధక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ




మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి జూన్ 26 2024 (వాయిస్ టుడే) : బెల్లంపల్లి వన్ టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాధక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని వన్ గ్రౌండ్ నుండి కాంట చౌరస్తా వరకు విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ యువత గంజాయి వంటి మత్తుపదార్థాలకు బానిసలు కావొద్దని కోరుతూ మత్తు పదార్థాల నిర్మూలనకై అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎవరైనా గంజాయి వంటి మత్తు పదార్థాలు సేవించినా, విక్రయాలు చేసిన పోలీసులకు సమాచారం అందించాలన్నారు. అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని ఏసీపీ హెచ్చరించారు.

# ప్రజల ఉసురుతీస్తున్న సహారా




### చెప్పులు అరిగేలా తిరిగిన రాని డబ్బులు



వాయిస్ టుడే ప్రతినిధి జూన్ 27 హుస్నాబాద్ ప్రతినిధి: హుస్నాబాద్ పట్టణంలోని సహారా బ్రాంచ్ లో దాదాపు నియోజకవర్గంలోని కొన్ని వందల మంది నుండి సహారా కంపెనీ నుండి డబ్బులు పొదుపు చేసుకున్నారు మరి కొంతమంది ఫిక్స్ డిపాజిట్లు చేసుకున్నారు ఫిక్స్ డిపాజిట్ చేసుకున్న లబ్ధిదారుల కాలపరిమితి పూర్తయినా కూడా ఇంతవరకు వారికి తిరిగి కంపెనీ వారు డబ్బులు చెల్లించలేదు అంతేకాకుండా నెలవారి మరియు రోజువారీగా కొంత కొంత పొదుపు చేసుకుందామని తలంపుతో సహారా కంపెనీలో రోజువారి నెలవారీగా చిట్టీలు పొదుపు చేసుకున్నారు వాటికి కూడా మెచ్యూరిటీ అయిపోయినా కూడా ఇంతవరకు డబ్బులు చెల్లింపులు జరగలేదు మెచ్యూరిటీకి టైం అయిపోయినప్పటికీ లబ్ధిదారుడు చెప్పులు అరిగేలా ఆఫీసులచుట్టూ తిరిగిన కూడా అక్కడ ఉండే ఉద్యోగులు నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారు అంతేకాకుండా మెచ్యూరిటీ అయిపోయినా కూడా డబ్బులు అప్పుడు ఇస్తాం ఇప్పుడు ఇస్తామని మభ్యపెడుతూ ప్రభుత్వం నుండి కొత్త స్కీం గుర్తింపు పొంది అదే స్కీం ద్వారా పాత ఆఫీసులో డబ్బులు చేస్తున్నారు పాత లబ్ధిదారులను చెప్పులు అరిగలా తిరిగించుకుంటూ లబ్ధిదారులకు ఎగనామం పెడుతున్నారు లబ్ధిదారులకు డబ్బులు రావాలంటే మేము ఇచ్చిన పోర్టాలలో మీ సేవలో అప్లై చేసుకోవాలని లబ్ధిదారులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు వచ్చిన లబ్ధిదారులందరికీ వారి కట్టిన పైసలకు సరైన విధంగా ఒక పాస్ పుస్తకంలోనే రాస్తున్నారు దానికి సంబంధించిన వారి అకౌంట్లో కంప్యూటర్లో ఎంటర్ చేయడం లేదు మరియు రసీదు ఇవ్వడం లేదు దీని గురించి వివరణ అడగగా సిస్టం పనిచేయడం లేదని సమాధానం దాటవేసే ప్రయత్నం చేస్తున్నారు ఈ సందర్భంగా బాధితులు తమ గోడు వెళ్ళబోసుకుంటూ అక్కన్నపేట మండలం రామవరం గ్రామానికి చెందిన మహంకాళి అరుణ తమ బిడ్డచదువుల కోసమని ఆరు లక్షల రూపాయలు సహారా కంపెనీ కట్టింది ఇందులో ఒకటి ఫిక్స్ డిపాజిట్ కాగా రెండు నెలవారి చిట్టీలుకట్టింది బిడ్డ పై చదువుల కోసం ఆఫీసుకు వెళ్లి అడిగితే నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారు అలాగే హుస్నాబాద్ పట్టణం చెందిన బొల్లి సరోజన ఐదు లక్షల అరవై వేల రూపాయలు తన వృద్ధాప్యంలో అవసరానికి అక్కడికి వస్తాయని తన భర్త మరణించే ముందు కట్టడం జరిగింది కానీ తన భర్త మరణించి నాలుగు సంవత్సరాలు అయినా ఆఫీసుల చుట్టూ తిరిగి అష్ట కష్టాలు పడుతుంది ఇదంతా ఆఫీస్ లో ఉన్న సిబ్బందికి పట్టింపు లేదు అంతేకాకుండా హుస్నాబాద్ మండలం ఆరేపల్లి గ్రామానికి చెందిన దేవుని కొమురయ్య ఒక లక్ష రూపాయలు నెలవారీగా కట్టడం జరిగింది తను కట్టిన పైసలు ఇవ్వకపోగా అనారోగ్యంతో ఉన్న అన్న కూడా నిర్లక్ష్యంగా సమాధానం చెబుతూ కాలం వెళ్లదీస్తున్నారు వృద్ధాప్యంలో కూడా కొమురయ్యకు ఈ ఇబ్బందులు తప్పడం లేదు ఇకనైనా సహారా కంపెనీ వారు ప్రజలకు తగు న్యాయం చేయాలని వారు కట్టిన పైసలు వారికి తిరిగి చెల్లించాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ప్రజలు లబ్ధిదారులు హెచ్చరిస్తున్నారు అయితే ఏజెంట్లు వారి యొక్క జాడ ఎక్కడ అని లబ్ధిదారులు ప్రశ్నిస్తున్నారు పాలసీలు చేయించే సమయంలో పాలసీలు చేయించి వారితో డబ్బులు కట్టించుకుని కమిషన్లు పొంది ఇప్పుడు లబ్ధిదారులకు డబ్బు అవసరం పడితే ముఖం చాటేస్తున్నారు వాళ్లకు డబ్బులు ఇప్పించాల్సిన అవసరం లేదా అని లబ్ధిదారులు వాపోతున్నారు.